HICON SERIES

CLASS 3 TERM-1

# తెలుగు భారతి

LESSON 5







CLICK HERE TO ACTIVATE

LESSON

PART 1

# 5. ఉపాధ్యాయ దినోత్సవం

- ( సంభాషణ )



సమయం : ఉదయం 7 గంటలు

**తాతయ్య :** ఏం విజయ్, ఈ రోజు చాలా తొందరగా తయారవుతున్నావే ?

**విజయ్ :** ఈ రోజు మా పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం తాతయ్యా! తొందరగా వెళ్ళాలి.

**తాతయ్య :** ఓహో. ఈ రోజు సెప్టెంబరు 5వ తేదీ కదూ..... మరచేపోయాను. విజయ్, ఈ బొమ్మ చూశావా?

**విజయ్ :** భలే భలే ! బండిని మనుషులు లాగుతున్నారేమి తాతయ్యా !

**తాతయ్య :** బండిని లాగుతున్నది విద్యార్థులు. బండిలో కూర్చున్నది ఎవరో తెలుసా ?

**విజయ్ :** ఎవరు తాతయ్యా ?

**తాతయ్య :** భారతరత్న డా।। సర్వేపల్లి రాధాకృష్ణన్

**విజయ్ :** అలాగా !

**తాతయ్య :** రాధాకృష్ణన్ గొప్ప విద్యావేత్త, తత్వవేత్త. దేశ విదేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులుగా పనిచేశారు. మైసూరులో ఆచార్యులుగా పనిచేసి, ఆ ఊరు వదలి వెళ్ళేటప్పుడు...

**విజయ్ :** ఆ ....

**తాతయ్య :** విద్యార్థులు ప్రేమతో ఆయన కూర్చున్న గుర్రపు బండిని రైల్వే స్టేషన్ వరకు లాగారు.

**విజయ్ :** ఎందుకు తాతయ్యా !

**తాతయ్య :** వారి శిష్యులకు ఆయనపట్ల ఉన్న గౌరవం, ప్రేమ అలాంటివి

విజయ్ : రాధాకృష్ణన్ గారి గురించి తెలుసుకోవాలని ఉంది తాతయ్యా ! చెప్పవూ ?

తాతయ్య : రాధాకృష్ణన్ 1888వ సంవత్సరం సెప్టెంబరు 5న పుట్టారు. అప్పటి చిత్తూరు జిల్లాలోని తిరుత్తణి వీరి జన్మస్థలం. ప్రస్తుతం ఇది తమిళనాడులో ఉంది. వీరు సామాన్య కుటుంబానికి చెందినవారు. ఆయన చురుకుదనం, తెలివితేటలకు ఉపాధ్యాయులే ఆశ్చర్యపోయేవారట !

విజయ్ : అబ్బో ! అంత గొప్పవారా ? తాతయ్యా ?

తాతయ్య : అవును. మొదట ఆయన ఉపాధ్యాయుడుగా పనిచేశారు. ఉపాధ్యాయ వృత్తికే గౌరవం తెచ్చారు. అంచెలంచెలుగా ఎదిగారు. రాష్ట్రపతి పదవి పొందారు. ఆయన సేవలకు అత్యున్నత పురస్కారంగా ప్రభుత్వం వారు భారతరత్న ఇచ్చి గౌరవించారు. ఆయన పుట్టిన రోజున ఉపాధ్యాయ దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం.

విజయ్ : అయితే మా పాఠశాలలో ఇవాళ జరిగేది ఇదేనన్నమాట.

తాతయ్య : ఔను.

విజయ్ : భలే బాగా చెప్పావు తాతయ్యా ! ఇక నేను బడికి వెళ్తా సమయమౌతోంది.

సమయం : సాయంత్రం 6 గంటలు

తాతయ్య : విజయ్, బడిలో కార్యక్రమం బాగా జరిగిందా ?

విజయ్ : చాలా బాగా జరిగింది తాతయ్యా ! మొదట పాఠశాలలో సమావేశమయ్యాం. వేదికపై రాధాకృష్ణన్‌గారి చిత్రపటాన్ని ఉంచారు. పూలమాల వేశారు. తర్వాత......

తాతయ్య : మీ ఉపాధ్యాయులెవరైనా మాట్లాడారా?



విజయ్ : ఆ ! మాట్లాడారు. ముందుగా మా ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణన్ గారి జీవిత చరిత్ర చక్కగా వివరించారు. తర్వాత కొంతమంది ఉపాధ్యాయులు, పిల్లలతోపాటు నేను కూడా మాట్లాడాను.

తాతయ్య : నీవూ మాట్లాడావన్న మాట !

విజయ్ : ఆ ! నేనూ మాట్లాడాను. తర్వాత ఇటీవల పదవీ విరమణ చేసిన సులోచన టీచరు గారిని మేమంతా సన్మానించాము.

తాతయ్య : బావుంది. ఈ రోజు ఉత్తమ ఉపాధ్యాయులకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అవార్డులు ఇచ్చి గౌరవిస్తారు.

నీతి:- గురువులను గౌరవించడం మన కర్తవ్యం.




## I. అర్థాలు :

| | | |
|---|---|---|
| విద్యావేత్త | = | బాగా చదువుకున్నవారు |
| తత్వవేత్త | = | వేదాంతం తెలిసినవారు |
| ఆచార్యులు | = | గురువులు |
| జన్మస్థలం | = | పుట్టిన ప్రదేశం |
| అత్యున్నత | = | మిక్కిలి (ఎంతో) విలువైన |
| ప్రస్తుతం | = | ఇప్పుడు |
| పురస్కారం | = | బహుమతి |

## II. వ్యతిరేకపదాలు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదయం | × | సాయంత్రం | తొందర | × | ఆలస్యం |
| గొప్ప | × | మామూలు | ప్రేమ | × | ద్వేషం |
| గౌరవం | × | అగౌరవం | | | |

## III. ఏకవచనం - బహువచనం

| | | |
|---|---|---|
| దినోత్సవం | - | దినోత్సవాలు |
| మనిషి | - | మనుషులు |
| విద్యార్థి | - | విద్యార్థులు |
| ఆచార్యుడు | - | ఆచార్యులు |
| శిష్యుడు | - | శిష్యులు |

IV. క్రింది వాక్యాలలో తప్పు ( × ) ఒప్పు ( ✓ ) లను బ్రాకెట్లలో గుర్తించండి.

1. విద్యార్థులు గుర్రపు బండిని రైల్వేస్టేషన్ వరకు లాగారు ( )
2. రాధాకృష్ణన్ 1988వ సంవత్సరంలో జన్మించారు. ( )
3. మొదట ఆయన రాష్ట్రపతి పదవిని పొందారు ( )
4. వేదికపై రాధాకృష్ణన్ గారి చిత్రపటాన్ని ఉంచారు. ( )

V. క్రింది ఖాళీలను పూరించండి.

1. ________________ లో కూర్చున్నది ఎవరో తెలుసా ?
2. రాధాకృష్ణన్ గొప్పవిద్యావేత్త ________________
3. చిత్తూరు జిల్లాలోని తిరుత్తణి వీరి ________________
4. ఆయన సేవలకు అత్యున్నత పురస్కారంగా ప్రభుత్వం వారు ________________ ఇచ్చి గౌరవించారు.

VI. సరైన జవాబుకు ముందున్న అక్షరాన్ని బ్రాకెట్టులో వ్రాయండి.

1. వారి శిష్యులకు ఆయనపట్ల ఇవి ఉండేవి. ( )
   (క) గౌరవం, ద్వేషం (గ) గౌరవం, సులకన (చ) గౌరవం, ప్రేమ
2. తిరుత్తణి ప్రస్తుతం ఏ రాష్ట్రంలో ఉంది ? ( )
   (క) తమిళనాడు (గ) ఆంధ్రప్రదేశ్ (చ) కర్నాటక
3. ఎవరి పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం ? ( )
   (క) చాచా నెహ్రూ (గ) రాధాకృష్ణన్ (చ) మహాత్మగాంధీ
4. రాధాకృష్ణన్ గారి చిత్రపటాన్ని ఎక్కడ ఉంచారు ? ( )
   (క) వేదికపై (గ) నల్లబల్లపై (చ) కుర్చీపై

VII. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| 1. బాలల దినోత్సవం | ( ) | (క) | అక్టోబర్ 2 |
| 2. స్వాతంత్ర్య దినోత్సవం | ( ) | (గ) | సెప్టెంబర్ 5 |
| 3. గాంధీ జయంతి | ( ) | (చ) | నవంబర్ 14 |
| 4. రిపబ్లిక్ డే | ( ) | (జ) | ఆగస్టు 15 |
| 5. ఉపాధ్యాయ దినోత్సవం | ( ) | (ట) | జనవరి 26 |

VIII. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. రాధాకృష్ణన్ ఎప్పుడు, ఎక్కడ జన్మించారు ?
2. ఆయన ఎక్కడ ఆచార్యులుగా పనిచేశారు ?
3. ఆయనను శిష్యులు ఎలా గౌరవించారు ?
4. రాధాకృష్ణన్‌కు ప్రభుత్వం ఇచ్చిన అత్యున్నత పురస్కారం ఏమిటి ?

## వ్యాకరణము

మేమెవరో చెప్పండి

ప్రశ్నల చివర నేనుంటాను
నేను ఉంటే జవాబు ఇవ్వవలసిందే !
నేనెవరినో చెప్పండి.?

( ప్రశ్నార్థకం )

( ఆశ్చర్యార్థకం )

ఆశ్చర్యాన్ని సూచిస్తా
సంబోధన కడ వస్తా
ఎవరిని ? నేనెవరిని ?

వాక్యము చివర నేనుంటాను.
నేను వచ్చినపుడు కొంచెంసేపు ఆపాలి
ఎవరిని? నేనెవరిని ?

( వాక్యాంత బిందువు )

పై గుర్తులను విరామ చిహ్నాలు అంటారు.

1. ప్రశ్నార్థకం ( ? )
2. ఆశ్చర్యార్థకం ( ! )
3. వాక్యాంత బిందువు (ఫుల్‌స్టాప్) ( . )

IX. ఉదాహరణలో చూపినట్లు పదం రాసి, అందులో చివరి అక్షరంతో మొదలయ్యే కొత్తపదాలు రాయండి.

ఉదా : పాప పని నిదానం నంది దినం

1. కడప :
2. శని :
3. హరి :

X. ఈ క్రింది పదాలకు సొంత వాక్యాలు రాయండి.

1. సన్మానం :
2. పురస్కారం :
3. వృత్తి :